నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం 22, నవంబర్ 2023

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం








## ఈసారి మనమే గెలుస్తున్నాం...

### కాంగ్రెస్కు వచ్చేది 20 సీట్లే...

- బారాస గెలిస్తే 24 గం. కరెంటు...
- కాంగ్రెస్ గెలిస్తే 3 గం.ల కరెంటే... కెసిఆర్
- పట్టిలేని భట్టి విక్రమార్కను గెలిపిస్తే వచ్చేదేమీ లేదు..
- బీఆర్ఎస్‌ను పొడగొట్టుకోవదు : సీఎం కేసీఆర్
- కమల్ రాజును గెలిపిస్తే మధిర నియోజకవర్గాన్ని అద్భుతంగా
- తీర్చిదిద్దే బాధ్యత నాది... కెసిఆర్
- అధికారంలోకొస్తే రైతుబంధు 16వేలు చేస్తాం. కెసిఆర్



సూర్య బ్యూరో/మధిర (మేజర్ న్యూస్ ) అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో సీఎం కేసీఆర్ దూకుడు మరింత పెరిగింది. ఇప్పటికే దాదాపు 70 సభల్లో మాట్లాడిన ఆయన ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని దుమ్మెత్తిపోస్తున్నారు. మంగళవారం మధిరలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం ప్రసంగించారు.

## ఇందిరమ్మ ఆశించిన రామ రాజ్యం రాబోతుంది



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణలో ఇందిరమ్మ కలలుగన్న రామ రాజ్యం రాబోతుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వీరన్న విజయం ఖాయమని కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

## ముదిగొండ ఎన్నికల ప్రచారంలో సీఎం కేసీఆర్ పై భట్టి విక్రమార్క ఫైర్



ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-ముదిగొండ మండలం బాణాపురంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బట్టి విక్రమార్క ఇందిరమ్మ రాజ్యం అంటేనే సంక్షేమం, అభివృద్ధి. ఆకలి చావులు ఇందిరమ్మ పాలనలో ఉన్నాయని అనడానికి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు బుద్ధుందా బుద్ధుందా అని" సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఫైర్ అయ్యారు.

సీఎం కేసీఆర్ కు బుద్ధుందా భట్టి విక్రమార్కకు భయపడే ముఖ్యమంత్రి కేసీఆర్ మధిరకు దళిత బంధు ఇచ్చారు.

ఇందిరమ్మ రాజ్యం అంటేనే సంక్షేమం, అభివృద్ధి ఉచిత కరెంటు కాంగ్రెస్ పేటెంట్, కెసిఆర్ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరం

## తుమ్మల పొంగులేటి పై సీఎం కేసీఆర్ సెటైర్లు



తుమ్మల పొంగులేటి పై సీఎం కేసీఆర్ సెటైర్లు.

- నోట్ల కట్టల ఆసాములకు ఓట్లతో బుద్ధి చెప్పాలని పిలుపు.
- అసెంబ్లీ గడప తొక్కనివ్వక పోవడానికి వాడెవడు అంటూ పొంగులేటి పై ఆగ్రహం.

భట్టీని చిత్తుగా ఓడించాలని పిలుపు.

సూర్య బ్యూరో/వైరా మేజర్ న్యూస్:- రాష్ట్ర మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై సీఎం కేసీఆర్ సెటైర్లు వేశారు. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పై కూడా సీఎం కేసీఆర్ విమర్శలు గుర్తించారు.

# తుమ్మల పొంగులేటి పై సీఎం కేసీఆర్ సెటైర్లు



మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఉద్దేశించి సీఎం కేసీఆర్ మాట్లాడుతూ ఇక్కడ మాజీ మంత్రి ఒకరు బాగా జరుగుతుండు కదా అంటూ ఎద్దేవా చేశారు. అంతేకాకుండా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై సీఎం కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ అభ్యర్థులను అసెంబ్లీ గేటు తాక నివ్వనటానికి వాడెవడండి అంటూ సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. అంతటితో ఆగని కేసీఆర్ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాను అన్నారు. అందుకు వైరాలో మంగళవారం మధ్యాహ్నం బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ వేదిక అయింది. ఈ సభకు సీఎం కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గోదావరి నది పారుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా లో సీతారామ ప్రాజెక్టు లాంటి ప్రాజెక్టు నిర్మించాలని గత 50 ఏళ్లలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి మంత్రులు ఎవరైనా ఆలోచించారా అంటూ ప్రశ్నించారు. మాజీ మంత్రి ఇక్కడ బాగా సరుకుతుండు కదా ఆయన కూడా సీతారాం ప్రాజెక్టు గురించి ఎందుకు ఆలోచించలేదంటూ తుమ్మల నాగేశ్వరరావును ఉద్దేశించి అన్నారు. ఇటీవల ఓ టీవీ ఛానల్లో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ధరణిధరణిపోర్టల్ ను రద్దు చేస్తామని చెప్పారచెప్పారని ఆయనను ఎన్నికల్లో చితిగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఇక్కడ కొంతమంది అహంకారంతో మాట్లాడుతున్నారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఉద్దేశించి సీఎం కేసీఆర్ పరోక్షంగా విమర్శించారు. వారి నోట్ల కట్టలు హైదరాబాదులో జరుగుతున్నాయని ఆరోపించారు. డబ్బు అహంకారంతో వారు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బి ఆర్ ఎస్ అభ్యర్థులను అసెంబ్లీ గడప తాకనివ్వకపోవటానికి వాడేవాడండి బాబు... నాకు అర్థం కావడం లేదని అన్నారు. అసెంబ్లీకి ఎవరిని పంపాలో నిర్ణయించేది మీరు కదా అని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అసెంబ్లీకి పంపి ఆ ఓటు మీ వద్ద ఉంది కదా అని బహిరంగంగా సభకు వచ్చిన ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ నోట్ల కట్టల ఆసాములకు కోట్ల విలువైన మీ ఓటును బి ఆర్ఎస్ కు గుద్ది బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సభలో ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు. రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి. మద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధు. వైరా ఎమ్మెల్యే లావుడియా రాముల నాయక్. వైరా టిఆర్ఎస్ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్. డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు. బి ఆర్ ఎస్ నాయకులు సంభాని చంద్రశేఖర్ జిల్లా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ ఎన్నికల ప్రచారంలో సీఎం కేసీఆర్ పై భట్టి విక్రమార్క ఫైర్



మంగళవారం ముదిగొండ మండలం గంధసిరి, బాణాపురం తండా, బాణాపురం, పెద్ద మండవ, వల్లభి, మల్లారం గ్రామాల్లో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాణాపురం గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు (సీఎం కేసీఆర్ అన్న కుమార్తె) కల్వకుంట్ల రమ్యారావ్ హాజరై మద్దతు ప్రకటించారు. ముదిగొండ మండలంలో అడుగడుగున ప్రజలు విక్రమార్క ఎన్నికల ప్రచారానికి బ్రహ్మరథం పట్టి ఆశీర్వదించారు. తెలుగుదేశం, సిపిఐ, వైఎస్ఆర్టిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొని విక్రమార్కకు జై కొట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన కార్నర్ మీటింగ్ లో భట్టి విక్రమార్క ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు రేషన్ కార్డులు అందాయని, భూసంస్కరణలు తీసుకువచ్చి పేదలకు భూముల పంపిణీ జరిగిందన్నారు. వందరోజుల ఉపాధి అందరికీ మెరుగైన వైద్యం, గరీబి హఠావు నినాదంతో దేశంలో ఉన్న ప్రజలందరికీ కూడా నీడ అందించిన ఘనత ఇందిరమ్మ రాజ్యందని అన్నారు. ఇందిరమ్మ సంక్షేమ రాజ్యం గురించి తెలుసుకోకుండా పిచ్చివాడిలా కేసీఆర్ మాట్లాడాడని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అంటనే కరెంటు, ఉచిత కరెంటు కాంగ్రెస్ పార్టీకి పేటెంట్ అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కారు చీకట్లే అంటున్న ఈ ముఖ్యమంత్రికి సోయి ఉన్నదా..? నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంతో ఉత్పత్తి అవుతున్న కరెంటును తాను ఇస్తున్నట్టు గొప్పలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో కొత్తగా ఎన్ని ప్రాజెక్టులు నిర్మించారు ఎంత కరెంటును ఉత్పత్తి చేశారు అని సీఎం కేసీఆర్ ను నిలదీశారు. “కాంగ్రెస్ ఉంటేనే కరెంటు వచ్చిందని, కాంగ్రెస్ కావాలి. కరెంటు కావాలి.



కేసీఆర్ నే ఇప్పుడు ప్రజలు వద్దని అంటున్నారని” తెలిపారు.కోరి తెచ్చుకున్న తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పులపాలు చేసిందని దుయ్యబట్టారు. నీళ్లు నిధులు నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఏ ఒక్కటి ప్రజలకు దక్కలేదన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టుల నిర్మాణం పేరిట ప్రజల సంపదను కొల్లగొట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా కృష్ణా, గోదావరి నదుల నుంచి చుక్క నీరు అదనంగా పొలాలకు పారించలేదని విమర్శించారు.”బిఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాలుగా నీళు రాలేదు. నిధులను పాలకులు దోపిడీ చేశారు. నియామకాలు కేసీఆర్ ఇంటికే పరిమితమైనవని” పోరాటం చేసి తెలంగాణ తెచ్చుకున్న ప్రజలకు మాత్రం ఏమి దక్కలేదన్నారు.గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలు ఇవ్వాల్సి వస్తుందనీ, కావాలనే పేపర్ లీక్ లు నిరుద్యోగుల జీవితాలతో టీఆర్ఎస్ ప్రభుత్వం చెలగాటం ఆడిందని ధ్వజమెత్తారు. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం దక్కకుండా అడ్డుగా ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో ముంచుదాం, దంచుదాం, దించుదాం, ప్రజల సంపద ప్రజలకు పంచుదామన్నారు. కేసీఆర్ అనే ఓ బండ రాయిని రత్నం అనుకుని పదేళ్లు నెత్తిన పెట్టుకున్న ప్రజలు బండకేసి బాధడానికి రెడీ అవుతున్నారు.వంద మంది కేసీఆర్ వచ్చి మీటింగ్లు పెట్టిన మహిళలు నన్ను ఏం చేయలేరు మధిర ప్రజలను కొనలేరు.నువ్వు (కేసీఆర్) మీ కొడుకు మీ అల్లుడు నీ బిడ్డ ఎవరు వచ్చి ఎన్ని కుట్రలు చేసినా భట్టిని ఏం చేయలేరు.ఇప్పుడే కాదు గతంలోనూ నన్ను ఓడించాలని కేసీఆర్ ఇలాగే ప్రయత్నించారు.కానీ సఫలం కాలేకపోయారు.కాంగ్రెస్ పార్టీ చెప్పేటివి గ్యారెంటీ మాటలు అయితే కేసిఆర్ చెప్పేటివి అన్ని గాలి మాటలేనని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన 100 రోజులని పూర్తిగా అమలు చేస్తామని వెల్లడించారు. ప్రజల సంపద ప్రజలకు పెంచాలని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను తీసుకొచ్చిందని వివరించారు. సమాజంలో సగభాగమైన మహిళలకు మహాలక్ష్మి పథకం క్రింద. ప్రతి మహిళకు 2500 రూపాయలు ప్రతి నెల అకౌంట్ లో వేస్తామన్నారు. మహిళలకు గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు ఇస్తామని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఒక్క కుటుంబం కూడా ఇల్లు లేదనే బాధ ఉండకుండా చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. పేదలు ఇండ్లు లేవని బాధపడడం ఈ రాష్ట్రానికి, సమాజానికి మంచిది కాదన్నారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఇంటి స్థలాలు ఇచ్చి, ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. అనారోగ్యంతో రాష్ట్రంలో ఎవరు బాధపడోద్దని ఆరోగ్య శ్రీ పథకాన్ని 10లక్షల రూపాయలకు పెంచుతామన్నారు. అని అన్నారు.

# ఈసారి మనమే గెలుస్తున్నాం...



కాంగ్రెస్ పార్టీ చరిత్రపైన, కాంగ్రెస్ నేతల అడ్డదిడ్డమైన వ్యాఖ్యలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓట్లేస్తే మోసోపోయి గోసపడుతరని హెచ్చరించారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తే మధిర నియోజకవర్గాన్ని అద్భుతంగా తీర్చిదిద్దే బాధ్యత తనదని హామీ ఇచ్చారు.దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ తయారైందన్నారు.ప్రతి ఇంటికీ మంచినీరు ఇచ్చే ఏకైక రాష్ట్రం మనదేనని చెప్పారు.చిత్తశుద్ధితో పనిచేస్తేనే విజయాలు సొంతమవుతాయని తెలిపారు“భట్టి విక్రమార్క మధిరను పట్టించుకోలేదని ఆయనకు ఓటేస్తే నష్టమే జరుగుతుందన్నారు. చుట్టపుచూపుగా నియోజకవర్గానికి వస్తుంటారన్నారు.కాంగ్రెస్ పార్టీ దళితులను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుందన్న ఆయన దళిత వర్గం నుంచి ఒక్క ఓటు కూడా భట్టి విక్రమార్కకు పడకూడదన్నారు. భారాస అభ్యర్థి కమల్‌రాజును గెలిపిస్తే మధిరలో దళితులందరికీ దళితబంధు ఇచే బాధ్యత ఆయన తీసుకుంటానన్నారు. కాంగ్రెస్‌లో డజను మంది ముఖ్యమంత్రి అభ్యర్థులున్నారన్నారు. వాళ్లకి మళ్లీ వచ్చేది 20 సీట్లే అన్నారు.భారాస అద్భుతమైన విజయం సాధించబోతోంది. గతం కంటే మనకి ఇంకో రెండు సీట్లు ఎక్కువే వస్తాయి”అని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. మొదటికే మోసం వస్తుందన్నారు. ఖమ్మం జిల్లాను ఆనుకొని పారుతున్న గోదావరి నుంచి లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథా అవుతున్నాయని, వాటిని ఒడిసి పట్టి ఖమ్మం జిల్లాకు సాగునీరు అందించాలన్న ఆలోచన కాంగ్రెస్ నాయకులకు ఎందుకు రాలేదని కేసీఆర్ ప్రశ్నించారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే సీతమ్మసాగర్ నిండుకుండను తలపించి..మధిర నియోజకవర్గంలో కరువు అనే మాట వినిపించదని ఆయన అన్నారు. అందుకే బాగా ఆలోచించి ఓటెయ్యాలని,బీఆర్ఎస్ గెలిస్తే ఇంకా బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతున్ది. అద్భుతాలు జరుగుతాయన్నరు.

కాబట్టి దయచేసి మంచి ప్రణాళికలతో ముందుకు పోయే బీఆర్ఎస్‌ను పోడగొట్టుకోవద్దు. ఈ పట్టిలేని భట్టి విక్రమార్కను గెలిపిస్తే వచ్చేదేమీ లేదు’ అని ఆయనఅన్నారు.‘రాష్ట్రంలో ఎలాగూ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తది కాబట్టి ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తేనే మీకు లాభం. నా మాటను గౌరవించి మీరు బీఆర్ఎస్ అభ్యర్థి కమల్‌రాజ్ ని గెలిపించండి. ఆయన సౌమ్యుడు, విద్యాధికుడు, మీ మధ్యనే ఉంటడు. మీకందరికీ తెలిసిన వ్యక్తి. ఆయనను గెలిపిస్తే మధిరను అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు.

# ప్రజల కోసం పల్లె పల్లెకు

**- సండ్ర గెలుపు కోసం బండి ప్రయాణం, -నేటి యువతకు ఆయన జీవితం ఆదర్శం**
**- ప్రపంచ దేశాలను చుట్టిన చరిత్ర ఆయనది**
**-రాష్ట్రాధినేతకిచ్చిన మాట కోసం చెమటోడుస్తున్న బండి**
**- చదువు, నిజాయితీ ,కష్టపడే తత్వమే నన్నీ స్థాయికి తెచ్చిందంటున్న బండి**













**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గెలుపును కాంక్షిస్తూ పల్లె ,పల్లెకు తిరుగుతూ ప్రజలను కలుసు కుంటున్నారు రాజ్యసభ సభ్యులు, హెటిరో డ్రగ్స్ అధినేత బండి పార్థసారథి రెడ్డి.తెలంగాణ రాష్ట్ర అధినేత కే.సి.ఆర్ ఆదేశాలకనుగుణంగా అహర్ని శలు శ్రమిస్తూ, ఎంత ఎదిగినా, ఒదిగి ఉండాలనే నియమాలను పాటిస్తూ, నేటి యువతకు ఆయన ఓ ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఓ మారుమూల పల్లెటూరులో రైతుబిడ్డగా జన్మించిన బండి పార్థసారథి రెడ్డి ,తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదువుకుని ఇంతింతై ఓటుడింతై అన్న చందంగా ప్రపంచ స్థాయికి ఎ దిగారు. అత్యున్నత విద్యావంతుడై ,పారిశ్రామిక దిగ్గజంగా మారి అనేక దేశాల అధ్యక్షులు, ప్రధానులతో ఎంతో సన్నిహితంగా మసలుతున్న పార్థసారధి రెడ్డి సేవా గుణాన్ని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కేసీఆర్ రాజ్యసభ పదవినిచ్చి గౌరవించారు. తనకిచ్చిన పదవి అలంకారప్రాయం కాకూడదని, తనకు వచ్చిన అవకాశం ద్వారా ప్రజలకు సేవ చేయాలని మంది మార్బలాన్ని వదిలేసి, ఓ సాధారణ కార్యకర్తలా గల్లీలలో తిరుగుతూ బి.ఆర్.ఎస్ పార్టీ, శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గెలుపుకై కృషి చేస్తున్నారు. తాను హాజరయ్యే ఆత్మీయ సమ్మేళనాలలో నాలుగు విషయాలను ప్రజల వద్ద ప్రస్తావిసు న్నాడు. అందులో మొదటిది చదువు, రెండవది కెసిఆర్ దూరదృష్టి, రాష్ట్రాన్ని ఏ విధంగా నడిపిస్తు న్నాడు, పేదల కోసం ఎటువంటి పథకాలు అమలు చేయాలని ఆలోచిస్తున్నాడో వివరిస్తు న్నారు, అదేవిధంగా శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యను ఎందుకు గెలిపించాలో , ఎందుకు అటువంటి నాయకుడు ప్రజలకు అవసరమో క్లుప్తంగా వివరిస్తున్నారు. తాను సంపాదించిన దాంట్లో సమాజ సేవకు ఉపయోగించే విధంగా నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, నిరుపేదలలో కష్టపడి చదువుకుంటూ, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పిల్లలకు పరీక్ష ఫీజులు చెల్లిస్తూనే, మరికొందరిని చదివిస్తున్నారు. శత్రువులను సైతం మిత్రులుగా భావిస్తూ, రాజకీయ విమర్శలు జోలికి పోకుండా పార్టీ విధి, విధానాలను, ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనికతను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు బండి. ఆత్మీయ సమ్మేళనాలకు హాజరయ్యే ప్రజలంతా బండి ప్రసంగాలకు మంత్రముగ్ధులవుతున్నారు. గ్రామాలలో జరుగుతున్న సమావేశాలకు ప్రజలు తండోపతండాలుగా హాజరవుతూ సండ్ర వెంకట వీరయ్య కు జై కొడుతూ, బండికి సలాం చేస్తున్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, చదువుకుంటే నాలాంటి వందల మంది బండి పార్థసారధి రెడ్డిలు తయారవుతారని, అప్పుడు మీ బిడ్డలు కూడా గ్రామాలలో ఉన్న ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తన ప్రసంగాల ద్వారా ప్రజలకు తెలుపుతున్నారు. 600 తో నాడు తాను పనిచేశానని నేడు వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నానని ఇదంతా తన తల్లిదండ్రుల పుణ్య%శీ%, తాను చదువుకున్న చదివేనంటున్నారు. గత కొన్ని రోజులుగా సండ్ర గెలుపు కోసం బండి పడుతున్న కష్టానికి నియోజకవర్గంలో వార్ వన్ సైడ్ అవుతుంది.

# హామీల అమలులో కేసీఆర్ విఫలం

**-సిపిఎం అభ్యర్థిని గెలిపించండి - సాయిబాబు**




**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్):**

హామీల అమలులో సీఎం కేసీఆర్ విఫలమయ్యారని,రానున్న వైరా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూక్య వీరభద్రం ను గెలిపించాలని సిఐటియు జాతీయ నాయకులు మందనపు సాయిబాబు నియోజకవర్గ ఓటర్లను కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఈ ఎన్నికలు కీలకమైనవి అని, విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలన్నారు. సీఎం కేసీఆర్ హామీల అమలులో విఫలం అయ్యారని, ఆయన చెప్పేవి అన్ని బూటకం అన్నారు. బిఆర్ఎస్ ను ఓడించటం ద్వారానే తెలంగాణ రాష్ట్రానికి లాభం జరుగుతుందన్నారు. పది జిల్లాలను 33 జిల్లాలుగా ఏర్పాటుచేసి వాటికి కలెక్టర్లను,ఎస్పీలను నియమించిన సీఎం ఖాళీగా ఉన్న పోస్టులను ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. రెండున్నర లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. 25 లక్షల మంది పట్టభద్రులైన నిరుద్యోగులు ఉన్నారని అన్నారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని, కానీ వీటి కల్పనలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతుబంధు అంటూ భజన చేస్తున్నారే తప్ప రైతులకు ఒరిగేదేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, నాయకులు మేరుగు సత్యనారాయణ, దొంతె బోయిన నాగేశ్వరరావు, బానోత్ బాలాజీ, గుడ్ల వెంకటేశ్వరరావు, రాయప్ప, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# జోజి మృతి తీరనిలోటు

**- భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు ఉప్పు నరసింహారావు**
**- తోటి కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం**



**కల్లూరు సూర్య న్యూస్ నవంబర్ (21) :** మేజర్ గ్రామ పంచాయతీ పరిధి అంబేద్కర్ నగర్ కు చెందిన వాడపల్లి జోజి (49) సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయము పాఠకులకు విదితమే. విషయం తెలుసుకున్న మండల భవన నిర్మాణ కార్మికుల సంఘం వారు జోజి మృతి తీరని లోటు అని ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం దహన సంస్కారాల నిమిత్తం మృతుని కుటుంబానికి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని , సంతపాన్ని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో గౌరవ సలహాదారు మూర్తాల పిచ్చిరెడ్డి ,అధ్యక్షులు ఉప్పు నరసింహారావు, ఉపాధ్యక్షులు అల్లు ఆశీర్వాదం ,సహాయ కార్యదర్శి ఎస్కె మహబూబ్ అలీ, తోటి భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# హస్తం మనందరి నేస్తం

- ఓటు మీ ఆయుదం.ఓటుతోనే దొరలను ఓడిద్దాం

- డా.మట్టా రాగమయి





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

సత్తుపల్లి నియోజకవర్గం పరిది లోని తల్లాడ మండలం, బిల్లుపాడు గ్రామంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకురాలు డా. మట్టా రాగమయి దయానంద్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాగమయి దయానంద్ కి ప్రజలు బ్రహ్మ రథం పడుతూ, పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ హస్తం మనందరి నేస్తమని, ఓటు అనే ఆయుధంతో దొరల పాలను తరిమికొడుతూ, హస్తం గుర్తుని అక్కున్న చేర్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ని ప్రజలందరు ఆశీర్వాదించాలన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ సిపిఐ,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సత్తుపల్లి అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న డాక్టర్ మట్టా రాగమయి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర్ గ్రామంలోని ఎంప్లాయిస్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వివరిస్తూ కరపత్రాలు పంచుతూ గోడ పత్రాలతో గడపగడపకు తిరుగుతూ హస్తం గుర్తుపై ఓటు వేసి డాక్టర్ మట్టా రాగమయి ని భారీ మెజారిటీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆచంట్టి శ్రీనివాసరావు, వంగ విజయ కుమారి, మిట్టపల్లి కిరణ్, ఎలమర్తి మధు, షేక్ భాషా, గోగినేని రమేష్, వంగ రంగారావు, భూక్య పుల్లయ్య, పొట్రూ వెంకటేశ్వర్లు, షేక్ అబ్బాస్, వంగ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# భట్టి వాహనంను తనీఖీ చేసిన అధికారులు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సీఎల్పీ నేత, మధిర కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క వాహనాలను నేలకొండపల్లి మండల కేంద్రంలో తనిఖీ చేశారు. మంగళవారం హైద్రాబాద్ నుంచి ముదిగొండ మండలంలో ప్రచారం కోసం నేలకొండపల్లి మీదుగా వెళ్తున్న సమయంలో నేలకొండపల్లి లో చెక్ పోస్టు వద్ద వాహనాలను ఆపి తనీఖీ చేశారు. ఈ తనీఖీలకు భట్టి సహకరించారు.

# జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మలను గెలిపించండి

- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కార్పొరేటర్ మలీదు జగన్

–నేడు ఖమ్మం లోని ఎస్.ఆర్ కన్వెన్షన్ హాల్లో యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**

నేడు ఖమ్మం ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ నందు జరుగు ఖమ్మం నియోజకవర్గం స్థాయి యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయడానికి జలగం నగర్, బల్లేపల్లి గ్రామంలో జరిగిన సన్నాహక సమావేశంలో మల్లి బాబు యాదవ్, కార్పొరేటర్ మలీదు జగన్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ, రాజకీయంగా ఎంతో అనుభవం కలిగిన నాయకులు, ఖమ్మం జిల్లా నలుమూలల అభివృద్ధి చేసి, వ్యక్తిగత స్వార్థాలకు ప్రయోజనాలకు అవకాశం ఇవ్వకుండా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి కేవలం ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పట్టం కట్టే ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావును గెలిపించాలని, గతంలో యాదవ కురుమలను గుర్తించి ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మూడుమంతుల గంగరాజు, బమ్మిడి శ్రీనివాస్, చింతల ఉపేందర్, పొదిల భూపతి, పొదిలి బిక్షం యాదవ్, బరిగల ఉపేంద్ర పాల్గొన్నారు.

# రాందాస్ నాయక్ గెలుపునకు కృషి చేయాలి



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్):**

వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ విజయం కోసం సిపిఐ కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర నాయకులు నల్లమల చక్రవర్తి కోరారు. మంగళవారం ఏన్కూరు లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించడంలో పూర్తిగా విఫలం చెందారని విమర్శించారు. రైతులకు రుణమాఫీ పూర్తిగా చేయకుండా రైతులను అప్పులపాలు చేశాడని,. మెడిగడ్డ బ్యారేజీ నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో పగుళ్లు ఏర్పడ్డాయన్నారు. సకల జనుల పోరాటంతో ఏర్పడిన తెలంగాణ కేవలం తన కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చని కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్ నాయక్ ను గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్,సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్,టీడీపీ జిల్లా నాయకులు తాళ్లూరి అప్పారావు, సీపీఐ జిల్లా నాయకులు అమరనేని వీరభద్రం,కాంగ్రెస్,సీపీఐ, టీడీపీ నాయకులు తాళ్లూరి నరసింహారావు, ముక్తి వెంకటేశ్వర్లు,నల్లమలశివ,చీకటి పుల్లయ్య, భువనేశ్వరాజు, వాసిరెడ్డి నాగేశ్వరావు, వర్దబోయిన శ్రీను,లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# హెూం ఓటింగ్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్





**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్):**

మండలంలో జరుగుతున్న హెూం ఓటింగ్ ను మంగళవారం అదనపు కలెక్టర్ వైరా నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సత్యప్రసాద్ పరిశీలించారు. మండల వ్యాప్తంగా 32 మంది హెూ%శీ% ఓటింగ్ వేసేవారు ఉన్నారు. టిఎల్ పేటలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ ఎన్నికల్లో తొలిసారిగా పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్ద నుంచే ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. దీంతో అధికారులే స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి హెూం ఓటింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎం డి ఓ తుమ్మలపల్లి కృష్ణ, సెక్టర్ అధికారి నవీన్ కుమార్, పిఓ, ఏపీఓ పంచాయతీ కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

–జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్ )**

ప్రభుత్వ ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల వారికి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే న్యాయం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే ప్రతి ఉద్యోగి తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ అభ్యర్థికి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉండి ఉద్యోగుల తరఫున, కార్మికుల తరుపున పోరాడిన ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగులు దాచుకున్న జిపిఎఫ్ లోన్లు కూడా సాంక్షన్ చేయలేని పరిస్థితి దాపురించిందని తెలిపారు. జీతాలు టైంకి ఇయ్యలేని పరిస్థితులను కూడా టిఆర్ఎస్ ప్రభుత్వంలో చూసామని ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని తెలిపారు. ఇలాంటి ప్రజావ్యతిరేక పార్టీకి బ్యాలెట్ ఓటుతో బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

# భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం



**వైరా సూర్యమేజర్ న్యూస్:**
సిపిఐ(ఎం) వైరా అసెంబ్లీ అభ్యర్థి భూక్యా వీరభద్ర విజయాన్ని కాంక్షిస్తూ వైరా మున్సిపాలిటీ పరిధిలోని లీలా సుందరయ్య నగర్ నందు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి భూక్యా వీరభద్రం ఎన్నికల కరపత్రాన్ని, ఈవీఎం బ్యాలెట్ నమూనా పత్రాన్ని పంపిణీ చేస్తూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. చట్టసభలలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం లేకపోవడం వలన పేదల సమస్యల పైన చర్చించే అవకాశం లేకుండా పోతుందని, కష్టజీవుల కోసం పోరాడుతున్న భూక్యా వీరభద్రాన్ని గెలిపించడం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని, ప్రజలు ఆలోచించి సిపిఐ(ఎం) అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల రజిత, భూక్యా విజయ, కురుగుంట్ల శ్రీనివాసరావు, గుడిమెట్ల మోహన్ రావు, దేవబత్తిని లక్ష్మీతులసి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసిన ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు



**ఖమ్మం :సూర్యమేజర్ న్యూస్:**
మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వారి పూర్తి మద్దతు ఇస్తున్నామని తెలిపారు . వారు చేసిన అభివృద్ధి పనులను ప్రజల దృష్టికి తీసుకెళ్లి తుమ్మల నాగేశ్వర గెలుపుకే కృషి చేస్తామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో సుడా డైరెక్టర్ మక్తర్ షేక్ , ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్స్ అధ్యక్షులు బద్దల వెంకటేశ్వరరావు , ఉపాధ్యక్షులు అయితగాని అంజయ్య , ప్రధాన కార్యదర్శి ఏటుకూరి శ్రీనివాసరావు , జాయింట్ కార్యదర్శి గఫర్ పాషా , కార్యవర్గ సభ్యులు కలీం షేక్ , మాజీ అధ్యక్షులు గోరేమియా షేక్ , మాజీ జాయింట్ కార్యదర్శి ఎన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

# పువ్వాడ ఉదయ్ నగర్‌లో బిఆర్ఎస్‌లో చేరిక



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**
నవంబర్ 21 రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామం నుండి బండి గోపి వారి సతీమణి బిఆర్ఎస్ పార్టీ లో చేరారు గ్రామ అధ్యక్షులు జంగపెల్లి నూతన్ ప్రసాద్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంపాటి రవి, జిల్లా నాయకులు ఎస్ డి.షఫీ, వార్డ్ సభ్యులు సూరబోయిన వీరన్న, నారపోగు విజయ్, కార్యదర్శి సాధిక్ పాషా, కోశాధికారి గుర్రం మనోజ్, కాంపాటి ప్రభుదాస్, పడాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలోనే పోస్టల్ బ్యాలెట్ ఓటు అవకాశం కల్పించిన

### -ఎన్నికల సంఘం అధికారులు
### -వికలాంగులు ఇంటికి వెళ్లి ఓటు వేయించిన ప్రిసీడింగ్ అధికారులు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండలంలోని కొన్ని గ్రామాల్లో ఎన్నికల చరిత్రలోనే వృద్ధులు వికలాంగులు ఓటు సద్వినియోగం చేసుకునేందుకు ఇంటి దగ్గరికి వెళ్లి ఓటు వేసుకునే అవకాశం కల్పించిన ఎన్నికల సంఘం. మంగళవారం కోనాయిగూడెం లోని మండల అధికారి బిఎల్ఓ సహకారంతో ఇద్దరు వ్యక్తులు ఓటును వారికి ఇష్టం వచ్చిన వారికి వేసుకునే అవకాశం ఎన్నికల సంఘం అధికారులు కల్పించారు. రహస్య ఓటింగ్ వేయించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంటికి వచ్చి పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయించే విధానం కొత్తగా ఉండటంతో వారితోపాటు ప్రిసీడింగ్ అధికారులు పోలీస్ బందోబస్తు నడుమ హడావుడిగా కనిపించడంతో చుట్టుపక్కల ప్రజానీకం ఈ పోస్టులు బ్యాలెట్ విధానాన్ని చూసేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఊరులో ఓటు వేయించుకునేందుకు వాహనాలతో వచ్చిన అధికారులు లను చూసి ప్రజలు ఆశ్చర్యం చెంది...విషయం తెలుసుకొని సంతోషించారు.

# కాంగ్రెస్ పార్టీకే బి.సి సంక్షేమ సంఘం మద్దతు

### -సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ కే. వి కృష్ణా రావు



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్ )**
బి.సి సంక్షేమ సంఘం మద్దతు కాంగ్రెస్ పార్టీకేనని సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ కే. వి కృష్ణా రావు అన్నారు. ఖమ్మం లో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా బి.సి సంక్షేమ సంఘం పది నియోజకవర్గాల ముఖ్యకార్యకర్తల సమవేశములో ఆయన మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాలలో కెసిఆర్ బి.సి ల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని , బి.సి కులాలను ఓటుబ్యాంకు రాజకీయాలకే వాడుకున్నారని ,బి.సి లకు రాజకీయ ప్రాధాన్యత లేకుండా చేశారని విమర్శించారు. బి.సి బిడ్డలను విద్య నుంచి దూరం చేసే విధానాలు అవలంబించారని పేర్కొన్నారు. కష్టపడి చదువుకొన్న బి.సి బిడ్డలు ఎందరో ఉద్యోగ నియామకాలు లేక, పెళ్ళిలు కాక కుటుంబానికి భారం కాలేక పుట్టిన ఊరికి దూరంగా బతుకుతున్నారనిఆవేదన వ్యక్తంచేశారు. మన భవిష్యత్తు బాగుపడాలంటే తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ కు కృతజ్ఞతగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ తమ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హస్తం గుర్తుకు ఓటు వేయటమే కాకుండ పది నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించట కొరకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తిని మధు గౌడ్, నాయకులు గునగంటి వీరన్న, అరెంపుల లక్ష్మణ్,టి.రవి,తేజ, డి.శ్రావణ్,ఏ..బాను, శ్రీనివాసు,రాజేందర్, నాగేశ్వరావు, విరేశ్వరావు, సోమశేకర్,రాజశేఖర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

# రఘునాధపాలెంలో తుమ్మల యుగంధర్ సమక్షంలో కాంగ్రెస్‌లోకి భారీచేరికలు



**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్**
నవంబర్ 21 రఘునాధపాలెం మండలం రఘునాధపాలెం గ్రామంలో 450 కుటుంబాలు బిఆర్ఎస్ నుండి తుమ్మల యుగంధర్ సమక్షంలో కాంగ్రెస్ కండవాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై ఈరోజు కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరుగుతున్నాయని తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రతి పేదవాడికి అన్ని పథకాలు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని తుమ్మల యుగంధర్ ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రఘునాధపాలెం గ్రామ సర్పంచ్ గుడిపుడి రామారావు, మాజీ సర్పంచ్ రెంటాల ప్రసాద్, తాత రఘురాం, తక్కెలపాటి భద్రయ్య, మేడ బుచ్చిబాబు, బి.వెంకట నరసయ్య, ఈ. కృష్ణ, ఏ శివ పాల్గొన్నారు.

# బతుకులు బాగుండాలంటే కాంగ్రెస్ ని గెలిపించండి

### -కాంగ్రెస్ నాయకుడు మువ్వా విజయ్ బాబు



సత్తుపల్లి, సూర్య మేజర్ న్యూస్

పేదల బతుకులు బాగుండాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మాజీ డి.సి.సి.బి చైర్మన్ ,కాంగ్రెస్ నాయకుడు మువ్వా విజయబాబు ప్రజలకు పిలుపునిచ్చారు.టిడిపి, సిపిఐ,వైఎస్ఆర్ టీ.పి పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని డా.మట్టా రాగమయిదయానంద్ ఎన్నికల ప్రచారం తల్లాడ మండలంలో మంగళవారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ముఖ్య అతిదిగా డిసిసిబి మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు మువ్వా విజయబాబు పాల్గొని, మాట్లాడుతూ టిడిపి మద్దతుతో పోటీలో ఉన్న కాంగ్రెస్ గెలిస్తేనే అందరి జీవితాలు బాగుపడతాయన్నారు. బీ.ఆర్.ఎస్ ఓటమే లక్ష్యంగా కార్యకర్తలు కష్టపడాలని కోరారు. మన జీవితాలు బాగుపడే గ్యారంటీ పథకాలు కాంగ్రెస్ అమలు చేస్తుందన్నారు. కర్ణాటక రాష్ట్రంలో హామీ ఇచ్చిన ప్రతి పథకం అమలు జరుగుతుందన్నారు. ఇప్పుడు తప్పు చేస్తే ఐదేళ్లు అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. మట్టా కుటుంబం అన్ని కుటుంబాలకు అండగా నిలుస్తుందని భరోసా కల్పించారు. వాళ్ల సేవలను గుర్తు చేసుకొని హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు, ఎస్సీ, ఎస్టీ, మహిళ,రైతు, మైనార్టీ డిక్లరేషన్ గురించి వివరించారు. సోనియా గాంధీ,రాహుల్, ప్రియాంక గాంధీ నాయకత్వంలో రాష్ట్రం సమగ్రాభివృద్ధి జరిగే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని కోరారు. కార్యక్రమంలో అభ్యర్థి మట్టా రాగమయి.కృష్ణమూర్తి, టిడిపి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి పొట్రూ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# అగ్రదేశం చూపు భారతదేశం వైపు

### - తెలంగాణ అభివృద్ధి,సంక్షేమంలో కేంద్రం నిదులు

### - ఒక్క అవకాశం ఇవ్వండి బీజెపి అభ్యర్థి నంబూరి..



సత్తుపల్లి,సూర్య మేజర్ న్యూస్

ప్రధాని మోడీ పాలనతో అగ్రదేశం చూపు భారతదేశం వైపు చూస్తుందని బిజేపి సత్తుపల్లి అభ్యర్ది నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. మంగళవారం సత్తుపల్లి మండలంలోని రామానగరం, తాళ్లమడ, నారాయణపురం, కిష్టాపురం తుమ్మూరు భీమవరం గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి బీజెపితోనే సాధ్యపడుతుందన్నారు.పేదలకు ఇచ్చే సన్నబియ్యం కేంద్రం పుణ్యమేనని, గ్యాస్ సిలిండర్లలోనూ కేంద్ర సబ్సిడీ ఉందన్నారు. మహిళా సంక్షేమం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతుందన్నారు. తెలంగాణలోని ప్రతి పంచాయతీలో జరిగే అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సాగుతున్నాయన్నారు.బీజెపిని గెలిపిస్తే సీఎం అవకాశం బీసీలకు రాబోతుందన్నారు. అయోధ్యలో రామ మందిరం కట్టిన చరిత్ర బిజెపిదే అన్నారు. తెలంగాణలో మోడీ పాలనను స్వాగతించి, గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రంమలో భాస్కర్ల వీరంరాజు, నాయుడు రాఘవరావు, పాలకొల్లు శ్రీను, పర్సా రాంబాబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులందరికీ దళిత బంధు

### -పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి..





ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్

నియోజకవర్గంలోని దళితులందరికీ దళిత బంధు పథకం అందరికీ అందేలా కృషి చేస్తానని బిఆర్ఎస్ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని సాయి గణేష్ నగర్ లో గల కందాల క్యాంప్ కార్యాలయంలో మానుకొండ శ్రీను ఆధ్వర్యంలో దళితుల పాలేరు నియోజకవర్గ ఆత్మీయ సమావేశంలో కందాల మాట్లాడుతూ నేను ఎంత ఎక్కువ మందికి సహాయం చేస్తే అంత ఆనందపడతానని, ప్రతి దళిత వాడను అభివృద్ధి చేసే బాధ్యత నాదని,పాలేరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించాలని కోరారు.దేశంలోనే తెలంగాణ అద్భుత ప్రగతి జరిగిందని,దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలోని అమలవుతున్నాయని అన్నారు. ఇలాంటి గొప్ప గొప్ప సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజల్ని చైతన్య పరచాలన్నారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు యాతాకుల భాస్కర్, పాలకుర్తి కృష్ణ,ఇటీ కిషోర్, కోట నాగేశ్వరరావు, వంగూరి యాకయ్య, ప్రభుదాసు, గుగ్గిళ్ళ ప్రభాకర్, వివిధ మండలాల నుంచి దళిత నాయకులు పాల్గొన్నారు.

# పిలిస్తే పలికే వాడిని నేను

### - నటించటం నాకు రాదు, - మన గ్రామాలు అందరికి ఆదర్శాలు

### - పని చేసే ప్రభుత్వం బి.ఆర్.ఎస్





సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్

అందరిలాంటి వాడిని కాదు నేను.పిలిస్తే పలికే వాడిని,మీ సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేవాడినన్నారు సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య.మంగళవారం సత్తుపల్లి మండలంలోని తాళ్ళమడ, బేతుపల్లి, గంగారం, రామగోవిందాపురం,పాకలగూడెం, నారాయణపురం,కిష్టాపురం,తుమ్మూరు,సధాశివునిపేట గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు సండ్ర. తమ గ్రామానికి వచ్చిన ప్రజాబందువుకు ప్రజలు ఘన స్వాగతం పలికుతూ,అడుగడుగునా ఆప్యాయతను కురిపించారు.ఓ వైపు చిరు వాన జల్లులు,మరో వైపు బంతిపూల జల్లులతో సండ్ర తడిసి ముద్దయ్యారు. ఈ సందర్భంగా ప్రజలు ఉద్దేశించి సండ్ర మాట్లాడుతూ గత పదిహేను ఏండ్లుగా మీకు సేవకుడిగా పని చేశానన్నారు.టీడీపీని నేను మధ్యలో వదిలేయలేదని, మంత్రులు,ఎం.ఎల్.ఏలుగా పని చేసినవాళ్లు పార్టీని వదిలేసి వెళ్లిపోయినా చివరిదాక నేను ఓ కార్యకర్తలా పని చేశానన్నారు .మీఅభీష్టం మేరకు,మీ అభివృద్ధి కోసం పార్టీ మారాను తప్ప, నాకు పదవులపై యావ ఉండి కాదన్నారు.పార్టీ మారి వెళ్లిన ఐదేండ్లలోనే రూ.వెయ్యి కోట్ల సత్తుపల్లిలో అభివృద్ధి పనులు చేసానన్నారు. అభివృద్ధి మీ కండ్ల ముందే ఉందని సూచించారు.టీడీపీ కండువా కప్పుకోని వాళ్లు నేడు చంద్రబాబు అరెస్ట్ ను ఖండించడం కేవలం రాజకీయ స్వార్ధం కోసమే తప్పా మీకోసం కాదన్నారు.ఎన్నికలప్పుడు వచ్చేవాళ్లను కాదని, మీతో మీమధ్యలో ఉండేవాళ్లను ఎన్నుకోవాలన్నారు.గత పదిహేను ఏండ్లుగా మీతో ఉన్నది ఎవరన్నది ఆలోచించాలన్నారు.ఆసరా పెన్షన్ ,కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్,రైతుబంధు,రైతుబీమా , కేసీఆర్ కిట్లు అందిస్తున్నా ప్రభుత్వం బీఆర్ఎస్ అని,మళ్లీ అధికారంలోకి వస్తే రైతుబంధు పదహారు వేలు చేస్తామని,ప్రతి ఇంటికి కేసీఆర్ బీమా కల్పిస్తామని,ఆసరా రూ. ఐదు వేలు చేస్తామని,మహిళలకు రూ.మూడు వేలు భృతి ఇస్తామన్నారు.కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్రావు, సర్పంచ్ లు వాసు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తుంబూరు సరస్వతీ దామోదర్ రెడ్డి, మోదుగు నీలిమ, వాణి రవి, దేశి రెడ్డి రంగారెడ్డి, తుమ్మూరు కృష్ణారెడ్డి, మందపాటి వెంకటరెడ్డి,శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, ఎంపీటీసీలు ,టిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పత్రాలను గడపగడపకు పంపిణీ ....

### -పొంగులేటి శీనన్న విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం..



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

మండలంలోని నర్సింహులగూడెం గ్రామం ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ హామీ పత్రాలను గడపగడపకు వెళ్లి వాటిని అందజేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే వాటన్నిటిని అమలు చేస్తుందని హామీ ఇచ్చి అలాగే పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అండగా నిలచి హస్తం గుర్తు పై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# పెద్దతోగు గ్రామం నుండి 35 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరిక

**-కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన పాయం వెంకటేశ్వర్లు**
**-కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ ఆశీర్వాదించండి**
**- ప్రతి పేదవాళ్ళకి 6 గ్యారంటీ పథకాలు అందే విధంగా కృషిచేస్తా.**



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)** – గుండాల మండలం ముత్తాపురం గ్రామపంచాయతీ పరిధి లో గల పెద్దతోగు గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి 35 కుటుంబాలు హస్తం గూటికి చేరారు. పినపాక కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాధారంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బారాస పార్టీ అధికారంలో రెండు సార్లు వచ్చినా ప్రజలకు అభివృద్ధి జరగలేదని అన్నారు. ఈ నియోజక వర్గంలో తాను అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి కనపడుతుందని అన్నారు. కేసీఆర్ మాటల గారడి తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. పేద ప్రజలకి మేలు జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. ప్రజలు మీ అమూల్యమైనా ఓటును కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు పై వేసి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు . అనంతరం ముత్తాపురం, తూరుబాక, మామకన్ను, కాచనపల్లి తదితర గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రచార కమిటీ కన్వీనర్ కొడెం ముత్యమాచారి, కో-కన్వీనర్ ఎస్కే ఖధీర్, టీజేఎస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపలి రమేష్, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తోలెం సాంబయ్య, కార్యదర్శి ఇల్లందుల అప్పారావు, పినపాక నియోజక వర్గ సమన్వయ కర్త ఇల్లందుల నరసింహులు, సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే షాహీద్, సాయనపల్లి ఎంపీటీసీ కల్తి కృష్ణారావు, ముత్తాపురం సర్పంచ్ పూనెం సమయ్య, రోళగడ్డ సర్పంచ్ అజ్మీరా మోహన్, శెంబునిగూడెం సర్పంచ్ ఈసం సుధాకర్,ముత్తాపురం ఉప సర్పంచ్ మోకాళ్ళ శంకర్, వంకుడోత్ రమేష్,దార అశోక్, ఊకె బుచ్చయ్య, మోకాళ్ళ బుచ్చయ్య ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# దొరల పాలన వద్దు... ఇందిరమ్మ పాలన ముద్దు...

**-కాంగ్రెస్ పార్టీ అధికారం వస్తే మెగా డీఎస్సీతో ఉద్యోగాలు కల్పిస్తాం**
**-గ్రూప్ వన్ టు పరీక్షలు పేపర్ లీక్ కాకుండా పకడ్బందీగా నిర్వహిస్తాం**
**-పై చదువులకు వెళ్లే విద్యార్థులకు రూ 40లక్షల వరకు ఇస్తాం**



**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)** – దొరల పాలన వద్దు.. ఇందిరమ్మ పాలన ముద్దు అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు. మంగళవారం చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీలో పొంగులేటి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ తో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. సింగరేణిలో బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేస్తాం గ్రూప్ 1 గ్రూప్ 2 పరీక్షలు పేపర్ లీక్ కాకుండా నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు పై చదువుల కొరకు విదేశాలకు వెళ్లే వారికి ఇప్పుడు రూ 20 లక్షలు మాత్రమే ఇస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ 40 లక్షల ఇప్పిస్తామని అన్నారు. గిరిజన తండా పంచాయతీలను ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి వాటిని అభివృద్ధి చేస్తాం అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ టీజేఎస్ సిపిఐ ఎంఎల్ పార్టీలు బలపరుస్తున్న సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ భూక్యాదల్ సింగ్ దయానంద్ శంకర్ నాయక్ పురుషోత్తం శ్రీనివాసరెడ్డి రమణారెడ్డి శ్రీరాము తదితరులు పాల్గొన్నారు.

# బీ ఆర్ యస్ ప్రచారంలో అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు కు జన నీరాజనం



**– మీ వెంటే మేము ఉంటాం అంటున్న ప్రజలు...**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) ఈనెల 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరుగునున్న నేపథ్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం పలు గ్రామపంచాయతీలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారం నిర్వహించిన ప్రతి గ్రామంలో మహిళలు హృదయపూర్వక ఆహ్వానాలు అందజేస్తూ హారతులు పట్టి జేజేలు పలుకుతున్నారు. ఈ క్రమంలోనే అభివృద్ధిని చూసి ఓటేయాలని కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి నన్ను ఆశీర్వదించాలని అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు ప్రజలను కోరుతూ ఓట్ల అభ్యర్థిస్తున్నారు. మారుమూల గ్రామాలను సైతం అన్ని విధాల అభివృద్ధి చేశానని మరలా బీ ఆర్ యస్ ప్రభుత్వం ఏర్పడితే పేదలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతుందని ఆయన ప్రజలకు తెలియజేస్తూ ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నారు. ఈ దిశలోనే మండల పరిధిలోని మొండివర్రే కాలనీ, మొండివర్రే, శ్రీరాంపురం, సరోజినీపురం, నల్లువారిగూడెం, నాగుపల్లి, ఆసన్నగూడెం, మర్రిగూడెం, నాచారం, సీతారాంపురం, రాళ్లబంజర, గణేష్ పహాడ్, గున్నేపల్లి, గట్టుగూడెం, ముష్టిబండ, వడ్లగూడెం, అల్లిపల్లి, రంగువారిగూడెం, మారప్పగూడెం, కొత్తూరు కాలనీ, గ్రామాలలో బీఆర్ యస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ములకలపల్లి జడ్పిటిసి సున్నం నాగమణి, బిఆర్ ఎస్ నియోజకవర్గ నాయకురాలు వర్గెల పూజ, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, బిఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి దొడ్డా రమేష్, యువ నాయకుడు పైడి సాయికుమార్, బానోతు పద్మావతి, ఆయా పంచాయతీల సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



# ఓటు హక్కు వినియోగించుకున్న దివ్యాంగులు, వయోవృద్ధులు



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) – 21 నుండి 22 తేదీలలోగా దివ్యంగులు , 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులకు ఇంటి నుండి ఓటుహక్కు వినియోగానికి అవకాశం కల్పించగా మంగళవారం వరకు 268 మంది ఓటుహక్కు వినియోగించుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. జిల్లాలో 241 మంది దివ్యాంగులు, 484 మంది 80 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధులు, 41 మంది అత్యవసర సేవల సిబ్బంది మొత్తం 766 మందికి ఫారం 12 డి ద్వారా హెూం ఓటింగ్‌కు అవకాశం కల్పించినట్లు చెప్పారు. వీరందరికీ ఈ నెల 21 నుండి 22వ తేదీల్లో ఎన్నికల సంగం నియమాల మేరకు ఇంటింటికీ వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా పటిష్ట బందోబస్తు, వీడియో గ్రఫీ నడుమ ఓటుహక్కు వినియోగానికి చర్యలు తీసుకునున్నట్లు చెప్పారు. హెూం ఓటింగ్ సమాచారాన్ని అన్ని రాజకీయ పార్టీలకు అందించినట్లు ఆమె పేర్కొన్నారు. ఇంటి నుండి ఓటు హక్కు వినియోగానికి ఎన్నికల సంఘం నియమ, నిబంధనలు మేరకు షెడ్యూల్ తయారు చేశామని, ఆ ప్రకారం హెూం ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల స్పష్టం చేశారు.

# 6 గ్యారెంటీలు అమలు కావాలంటే కూనంనేనికి పట్టం కట్టండి



**టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్రంలో అధికార పార్టీ అవినీతి పాలనను తరిమికొట్టి, పేదల పార్టీ అయినా కాంగ్రెస్ ను అధికారంలోకి తేవాలంటే కొత్తగూడెంలో కాంగ్రెస్, సిపిఎం, జనసమితి బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు ను గెలిపించుకుందామని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పిలుపునిచ్చారు. రామవరం, 2 ఇంక్లైన్, 14 నంబర్, 7 నంబర్‌బజార్, మార్కెట్ ఏరియా, పంజాబ్‌గడ్డ, నాగయ్యగడ్డ, బర్మాక్యాంప్, చిట్టి రామవరం, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, ధన్‌బాద్, రుద్రంపూర్, గౌతంపూర్ తదితర ప్రాంతాల్లో కూనంనేనితో కలసి ప్రచార కార్యక్రమంలో సీతారాములు పాల్గొని మాట్లాడారు. యువత, విద్యార్థులు, మహిళలకు ఉద్యోగ రంగాలలో అవకాశం కలిపించడమే తమ ఏజెండా అన్నారు. ఇంటింటా ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతాయని, 6 గ్యారంటీల పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తపరుస్తున్నారన్నారు. ముఖ్యంగా మహిళలకి అన్ని విధాల మేలు జరిగే విధంగా అమ్మ సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి పథకాలను నిర్ణయించడం జరిగిందని కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరించారు. కూనంనేని గెలిస్తే ఈ 6 గ్యారంటీ పథకాలు ప్రతిఒక్కరికి అందించే భాద్యత తనదని, ఈ నెల 30 న కంకికొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటివద్దే పోలింగ్



అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్) – మండల వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు, వయోవృద్ధులు 20 మందికి ఇంటి వద్దనే పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసి మంగళవారం రూట్ ఆఫీసర్లు పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రూట్ ఆఫీసర్( ఏఎస్ఓ) దుర్గారావు మాట్లాడుతూ ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు, రిటర్నింగ్ అధికారి అశ్వరావుపేట, ఏఈఆర్ఓ అధికారుల సూచనల మేరకు మండలంలో 80 సంవత్సరాలు నిండిన వయోవృద్ధులు ,దివ్యాంగులకు ఇంటి వద్దనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా పోలింగ్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఆఫీసర్ (ఏపీఎం) రామభద్రయ్య, ప్రొసీడింగ్ ఆఫీసర్ (జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు) ఏ వెంకటేశ్వరరావు, మైక్రో అబ్జర్వర్ ఎస్ భాస్కరరావు, పోలీస్ కానిస్టేబుల్ సలీం పాషా, బిఎల్వోలు, పాల్గొన్నారు.

# ఈ ధర్మయుద్ధంలో కాంగ్రెస్ దే విజయం



- ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలి
- పినపాక నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో తుమ్మల, పొంగులేటి



బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్రంలో రాబోయేది ఇందరమ్మ రాజ్యమని, ఈ ధర్మ యుద్ధంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తధ్యమని రాష్ట్ర మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో–కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. బూర్గంపాడు మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో మంగళవారం జరిగిన పినపాక నియోజకవర్గ విస్తృ తస్థాయి సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మానికి, అధర్మానికి జరుగుతున్న యుద్ధంలో ధర్మమే విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్, మిత్రపక్షాల కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. అధికార పార్టీ ధనమదంతో ఎన్నికల్లో కోట్లు కుమ్మరించి గెలవాలని చూస్తుందని పేర్కొన్నారు. విభేదాలను, మనస్పర్ధలను అన్నిటినీ పక్కనపెట్టి ఈ ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతిఒక్కరూ పని చేయాలని వారు పిలుపునిచ్చారు. బూత్ కమిటీ నుంచి ప్రతి ఒక్కరూ, నాయకులు సమన్వయంతో పనిచేసి ఈ నెల 30న జరిగే పోలింగ్ బూత్‌లలో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయించుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనిచేయాలన్నారు. ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ ఫథకాలను పూర్తి స్థాయిలో వివరించాలన్నారు. ఈ వారం రోజులు కష్టపడి పని చేసి ప్రత్యర్థుల వ్యూహాలను చిత్తుచేసి అంతిమంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు కార్యకర్తలు, నాయకులు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు మా ట్లాడుతూ ప్రజలందరూ తనను ఆశీర్వదించి ఎన్నికల్లో గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపెడతానని ఆయన అన్నారు. అందరూ కలిసికట్టుగా పని చేసి తన విజయానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుళ్ళూరి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ బి. అయోధ్యచారి, సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు పాకాలపాటి వెంకటేశ్వరరావు, టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు బట్టా విజయ్‌గాంధీ, డాక్టర్ చందా సంతోష్ కుమార్, పోలిబోయిన శ్రీవాణి, టిడిపి నియోజకవర్గ నాయకులు వట్టం నారాయణదొర, సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బూర్గంపాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా గెలిపించండి అభివృద్ధి చేస్తా.. కూనంనేని

- సుజాతనగర్ మండలంలో విస్తృతంగా ప్రచారం
- పూలదండలతో ఘన స్వాగతం పలికిన సిపిఐ శ్రేణులు



సుజాతనగర్, సూర్య (మేజర్‌న్యూస్) – వచ్చే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధి జరుగుతుందని కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలనికాంగ్రెస్ సిపిఎం టీజేఎస్ ప్రజా పందా టిడిపి పార్టీలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కోరారు. మంగళవారం మండలాల్లోని సింగభూపాలెం పాత అంజనాపురం కొత్త అంజినాపురం రూప్ల తండా స్టేషన్ బేతంపూడి జామల తండా కొయ్య గూడెం నరసింహ సాగర్ గ్రామాలలో కార్యకర్తలతో కలిసి ప్రచార వాహనాలపై భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామాలలో మహిళలు పెద్ద ఎత్తున పూలు చల్లుకుంటూ మంగళహారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్ల మధ్య యువకులు కేరింతలు ఆనంద ఉత్సాహంతో పార్టీ జెండాలతో జనసంద్రహంతో గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని 6 గ్యారెంటీ పథకాలతో పాటు ప్రజలకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో పోడు భూములకు సంబంధించిన రావలసిన పట్టాలు చాలా ఉన్నాయని ప్రభుత్వం ఏర్పడ్డాక వెంటనే అర్హులైన వారందరికీ పోడు పట్టాలు అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని బిల్లులు పెండింగ్ లో ఉన్న వారందరికీ ఐదు లక్షలు



అందజేస్తామన్నారు. తాను కొత్తగూడెం ఎంపీపీగా 2009 లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రజల కోసం త్రాగునీరు రోడ్లు డ్రైనేజీలు పాఠశాలల భవనాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు సేవ చేసుకుంటా నాని ఓట్లు వేసి గెలిపిస్తే మీ కష్టసుఖాల్లో పాలుపంచుకొని అన్ని విధాలుగా కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే.సాబీర్‌పాషా, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగ సీతారాములు, సిపిఐ మండల కార్యదర్శి భూక్య దస్రు, సంయుక్త కార్యదర్శి కుమారి, హనుమంతరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతలపూడి శేఖర్, నాయకులు బాగా మోహన్‌రావు, సహాయ కార్యదర్శి వేల్పుల భాస్కర్, పొదిల శీను, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల రాములు, సిపిఐ నాయకులు రామాంజనేయులు, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, తాళ్లూరి పాపారావు, తాళ్లూరు ధర్మారావు, తాళ్ల వెంకటేశ్వర్లు, భాగం కృష్ణ కుమారి, కృష్ణ, హతిరం, శీల పోగు సురేష్ ,కాంగ్రెస్ నాయకులు కోటేష్, మడిపల్లి శ్రీను, ఎట్టి వెంకటేష్, కాంగ్రెస్ సిపిఐ సిపిఎం ప్రజాపందా సంఘాల నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.



# ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అనుబోస్ కళాశాలలో చేపట్టనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపుకు చేపట్టాల్సిన కట్టదిట్టమైన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు కౌంటింగ్ కేంద్రాల్లో ఐరన్‌మెష్ ఏర్పాటు చేయాలని చెప్పారు. కేంద్రంలోకి వాహనాలకు అనుమతి లేదని ఆరుబయట నిర్దేశించిన ప్రదేశంలో వాహనాలు పార్కింగ్ చేయుటకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. ఏర్పాట్లు పర్యవేక్షణకు ఆర్ అండ్ బి ఈఈ భీమ్లా, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమ కుమారిలకు బాధ్యతలు అప్పగించారు. 25 వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి కేంద్రాన్ని అప్పగించాలని చెప్పారు.

# కారుగుర్తుకు ఓటు వేయాలని అవ్వను కోరుతున్న జడ్పీటీసీ పైడి



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ యస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావును గెలిపించాలని జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు వృద్ధురాలు అవ్వను కోరారు. మంగళవారం మండలంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జడ్పీటీసీ పైడి ఎన్నికల హామీలను తెలియచేస్తూ ఓట్లను అభ్యర్థించారు. బీఆర్‌యస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వృద్దులకు పింఛను రూ. 5 వేల వరకు పెంచుతారని, కేవలం రూ. 500 లకు గేస్ బండను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రైతుబంధు, కౌలు రైతులకు పెట్టుబడి సాయంగా రూ. 16 వేలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.

# బీఆర్‌యస్ ప్రచార సమన్వయ కర్త... దారా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) – మండలకేంద్రంలోని మల్లారం కాలనిలో బీఆర్‌యస్ నియోజకవర్గ ప్రచార సమన్వయకర్త దారా యుగంధర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరుస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ క్రమంలోనే గడపగడపకు తిరుగుతూ బీఆర్‌యస్ పార్టీకి ఓటువేసి కేసిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలనీ కోరారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, ఉద్యమ నాయకుడు గాజుబోయిన ఏసుబాబు, బెక్కం వెంకటేశ్వరరావు, పానుగంటి చిట్టిబాబు, గంగాధర రాజ్ కుమార్, పండూరి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేసే బీ ఆరెస్ నే గెలిపించండి





**-ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి**

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - ఏజెన్సీ గిరిజన ప్రాంతాలను సీఎం కేసీఆర్ సహకారంతో అభివృద్ధి చేస్తున్నటువంటి రేగ కాంతారావు కారు గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి కేసీఆర్ రుణం తీర్చుకోవాలని ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోగల దొంగతోగు పంచాయతీలో టిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో వివరిస్తూ ఇంటింటికి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఎంపీపీ మంజు భార్గవి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడక ముందు మారుమూల గిరిజన ప్రాంతాలైన చిన్న చిన్న గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోక తాగునీరు రవాణా సౌకర్యం కరెంటు లేక ఎన్నో ఇబ్బందులు పడేవారని కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కేసిఆర్ సీఎం అయ్యాక కొత్త జిల్లాలు కొత్త మండలాలు కొంత పంచాయతీలు ఏర్పాటు చేయడంతో త్రాగునీరు రవాణా సౌకర్యం కరెంటు సమస్యలు తీరాయని అన్నారు. చిన్న చిన్న కు గ్రామలను అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్ కు బిఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గం అభ్యర్థి రేఖా కాంతారావు ను అత్యదిక మెజారిటీతో గెలిపించాలని, కారు గుర్తుకు ఓటేసి సీఎం కేసీఆర్ రుణం తీర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రామయ్య సర్పంచ్ శంకర్ బాబు పార్టీ నాయకులు బాబా ఖయ్యూం ప్రవీణ్ ఆరిఫ్ ఎల్లం భాస్కర్ వీరన్న వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆశించిన రామ రాజ్యం రాబోతుంది






ఈ నెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పోదెం వీరయ్య విజయాన్ని ఆకాంక్షిస్తూ పొంగులేటి, మాజీ మంత్రి తుమ్మల, మాజీ ఎమ్మెల్సీ బాలసాని అభ్యర్థి వీరయ్యతో కలసి భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, మండలాల్లో ఎన్నికల ప్రచారం మంగళవారం నిర్వహించారు. తొలుత భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఈవో రమాదేవి ఆధ్వర్యంలో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, పొదెం గెలుపుతోనే భద్రాచలం నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని, రాముడు నడియాడిన భద్రాచల ప్రాంతాన్ని అన్ని విధాలుగా పొంగులేటి, పొదెం ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తామని తుమ్మల తెలిపారు. అనంతరం దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో వీరయ్య విజయం కోసం మండలాల్లో రోడ్‌షోలు నిర్వహించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య గెలుపు ఆకాంక్షిస్తూ కార్నర్ మీటింగు రోడ్ షోలో వీరయ్యను గెలిపించాలని పోంగులేటి, తుమ్మల ప్రజలను కోరారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్, సిపిఐ, టిడిపి పార్టీల సమిష్టిగా పనిచేసే భద్రాచలం అభ్యర్థి బరిలో ఉన్న వీరయ్యను గెలిపించాలని నియోజకవర్గాలకు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల చరిత్ర నేపథ్యంలో భవిష్యత్తుని నిర్దేశించేవిగా ప్రస్తావించారు. దేశం తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తుండగా రాష్ట్రం ఉమ్మడి ఖమ్మం జిల్లా వైపు చూస్తుందని పేర్కొన్నారు. ప్రజల పాలన మార్పును కోరుకుంటున్నారన్నారని, తాము ఏ ప్రభుత్వంలో ఉన్న ప్రభుత్వ కార్యక్రమాల అమలులో జిల్లా నెంబర్ వన్ చేశామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాల అమలు చేస్తామని, ఉమ్మడి జిల్లాల్లో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ప్రజలు కష్టపడి సంపాదించిన లక్షలు కోట్ల ప్రజల సొమ్మును దోచుకుని మళ్ళీ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని కెసిఆర్ పగటి కలలు కంటున్నాడన్నారు. భద్రాచలం నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని, కాంగ్రెస్‌దే విజయమని పేర్కొన్నారు. పూటకో మాట రోజుకు అబద్ధం ప్రజల దరిచారని సంక్షేమ పథకాలు ఇలాంటి మోసపూరిత వాగ్దానాలతో మీ ముందుకు వస్తున్న పార్టీలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒకే దపా రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, అటవీహక్కుల చట్టం కింద పోడుపట్టాలు ప్రతి ఒకరికి అందించామని, అదే రీతిగా ప్రభుత్వం ఏర్పాటు కాగానే సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసి తీరుతామన్నారు. యువకులకు వికలాంగులకు మహిళలకు ప్రాధాన్యతిస్తూ వారి సంక్షేమం కోసం ప్రస్తుతం అధికార పార్టీ కంటే మెరుగైన పథకాలను ప్రకటించిందని, ఈ ప్రజల అందరికీ అందడానికి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి వీరయ్యను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక ప్రజలు గుండె ధైర్యముతో ప్రశాంతంగా జీవించవచ్చునన్నారు... ప్రజా సంక్షేమం అభివృద్ధి ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు...సాధ్యమవుతుందని తెలిపారు...

## మండలంలో బిఆర్ఎస్ పార్టీ విస్తృత ప్రచారం





పినపాక, సూర్య(మేజర్‌న్యూస్) - మండల పరిధిలోని వెంకటేశ్వర్లపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అదేవిధంగా గ్రామంలోని గ్రామదేవతలను దర్శించుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు చెబుతున్నాయని నమ్మితే ఆగం చేస్తారని ఆయన అన్నారు .ఈనెల 30 తేదీన జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తనని గెలిపించాలని ఆయన కోరారు. పినపాక నియోజకవర్గం లో అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకోవడం జరుగుతున్నదన్నారు. భారతదేశంలో ఎక్కడైనా విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాల అమలు అవుతున్నాయని అన్నారు .ఈ ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్) మండలం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో కూనవరం గ్రామపంచాయతీ పరిధిలోని బొంబాయి కాలనీ ఏరియా నుంచి మహేష్, సీతారామరాజు, వంశీ, శ్రీధర్, నాగరాజు, వినోద్, విజయ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులతో పలు కుటుంబాలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ లో చేరారు. ఈసందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు జోరు తగ్గదు స్పీడు ఆగదని ఆయన అన్నారు తెలంగాణ ప్రభుత్వంలో అమలుపరిచిన సంక్షేమ పథకాలు బడుగు బలహీన వర్గాలు నిరుపేదలకు చేరువయ్యాయన్నారు, అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో విజయాన్ని అందించాలని కోరారు, తన జీవితం ప్రజాసేవకే అంకితం అని ఆయన అన్నారు, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పథకాలు దేశానికే రోల్ మోడల్ గా నిలిచాయన్నారు, సామాన్యులకు మేలు చేసే విధంగా బిఆర్ఎస్ మ్యానిఫెస్టో రూపొందించింది అని ఆయన అన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో సకల జన సంక్షేమం

- దొరలను గద్దె దింపాల్సిందే
- నిస్వార్థ పరుడు కూనంనేని గెలిపించండి
- సిపిఐ గెలుపే లక్ష్యంగా పనిచేయండి
- పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్‌లో భారీ రోడ్ షోలో పోటెత్తిన జనం
- రోడ్‌షోలో పొంగులేటి, తుమ్మల, కూనంనేని









**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)** – కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో రాష్ట్రంలోని సకల జనులకు సంక్షేమ ఫలాలు అందనున్నాయని కాంగ్రెస్, సిపిఐ నాయకులు తెలిపారు. రైతుకు గిట్టుబాటు, మహిళలకు సంక్షేమం, యువతకు ఉపాధి కాంగ్రెస్ మిత్ర పక్షాల గెలుపుతోనే సాధ్యమవుతుందని వారు తెలిపారు. కొత్తగూడెం సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కూనంనేని సాంబశివరావు మంగళవారం పాల్వంచ, కొత్తగూడెం, సుజాతనగర్ లో భారీ రోడ్డు షో నిర్వహించారు. రోడ్డు షోకు భారీగా జనం తరలి వచ్చారు. ప్రధాన వీధులు జన సంద్రాన్ని తలపించాయి. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ప్రధానమైన ఆరు హామీలను నెరవేరుస్తామని ఆయన తెలిపారు. ప్రతి మహిళ ఖాతాలో ప్రతి నెల రూ. 2,500 జమ చేస్తామని, ప్రతి మహిళకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. రైతు భరోసా పేరుతో రూ.15వేల పెట్టుబడి సాయం అందించడంతో పాటు కౌలు రైతులకు రూ.12వేలు అందిస్తామని తెలిపారు. ధాన్యం గిట్టుబాటు ధరకు రూ.500 అదనంగా కలిపి ఇస్తామని పొంగులేటి –తెలిపారు. కాంగ్రెస్, సిపిఐ మిత్ర పక్షాలుగా పోటీ చేస్తున్నాయని కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే ఇక్కడ కూనంనేని గెలిపించాలన్నారు. కాంగ్రెస్, సిపిఐ ఇప్పుడు వేరు కాదని సాంబశివరావు, తుమ్మల, నేను ముగ్గురం –ఒక్కటేనని పార్టీ నిర్ణయాలు గెలుపు కోసం మూడు చోట్ల పోటీ చేస్తున్నామని పొంగులేటి తెలిపారు. కాంగ్రెస్ గెలవాలంటే కొత్తగూడెం నియోజక వర్గంలో కంకి కొడవలి గుర్తుకు ఓటేయాలని పొంగులేటి సూచించారు. తుమ్మల మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అరాచక పాలనకు అంతం పలకాలన్నారు. సీతారామ ప్రాజెక్టుతో ఈ ప్రాంతం మొత్తం 1/2 సస్య శ్యామలం కానుందని సీతారామ పూర్తి చేసుకోవాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆయన కోరారు. 118 నియోజక వర్గాలలో కాంగ్రెస్ పార్టీకి సిపిఐ పార్టీ ఓట్లు వేస్తుందని ఇక్కడ కూడా కంకి కొడవలి గుర్తుకు ఓటు –వేస్తే చేతి గుర్తుకు వేసినట్లేనని తుమ్మల తెలిపారు. సాంబశివరావు నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్న నిస్వార్ధ పరుడని నిరంతరం ప్రజల కోసం పాటుపడుతున్న వ్యక్తి అన్నారు. అధికార పక్షానికి ఓటేస్తే అది దొరల గడికి చేరుతుందని కంకి కొడవలికి ఓటేస్తే అవి హస్తం గుర్తుకు పడినట్లేనని కాంగ్రెస్ కార్యకర్తలు గుర్తుంచుకోవాలన్నారు. అభ్యర్థి కూనంనేని మాట్లాడుతూ నిస్వార్థంగా ఈ ప్రాంతాభివృద్ధికి కృషి చేశానన్నారు. కాంగ్రెస్, సిపిఐ గెలుపు ఈ రాష్ట్రంలో ఒక గొప్ప మలుపుకు కారణం అవుతుందని ప్రతి ఇంటికి సంక్షేమం చేరుతుందన్నారు. కంకి కొడవలి గుర్తుకు ఓటేసి గెలిపించి తద్వారా కాంగ్రెస్ అధికారంలో వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన తెలిపారు. కొత్తగూడెంలో కూనంనేని గెలుపు కాంగ్రెస్ గెలుపుగా భావించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్, సిపిఎం, టిడిపి, టిజెఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి, టిఆర్ఎస్ ,ఎంఐఎం పార్టీలను ఓడించండి

– సిపిఐ ఎంఎల్ ప్రజా పందా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ



జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 30 న జరుగుతున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి, టిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలను ఓడించాలని సిపిఐ ఎంఎల్ ప్రజా పందా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోతు కృష్ణ పిలుపునిచ్చారు. జూలూరుపాడు మండలం కేంద్రంలో ప్రజాపంథా రాష్ట్ర కమిటీ ప్రచురించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. వీరభద్రపురం గ్రామంలో పార్టీ కార్యకర్తలతో మండల కార్యదర్శి భానోత్ ధర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న పార్టీ బిజెపి దేశవ్యాప్తంగా కులాల మధ్య మతాల మధ్య వైరుధ్యాల సృష్టించి పబ్బం గడుపుకుంటుందన్నారు. పేదల హక్కుల కోసం పోరాడుతున్న మేధావులపై నాయకులపై ప్రశ్నించే వారిపై ఉపా చట్టాలు ప్రమాదకరమైన చట్టాలు అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు బనాయించి జైళ్ళకు పంపిస్తున్నారని గతంలో గుజరాత్‌లో కూడా గోద్రా లాంటి ఘటనలు జరిగాయని, మైనారిటీలపై, ముస్లింలపై, క్రిస్టియన్ లపై, గిరిజనులపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చాక పేదల కోసం దేశ కోసం చేయవలసిన కృషిని మానేసి కుల మతాల మధ్య వైరుధ్యాలు పెట్టి పబ్బం గడుపుకుంటున్నారని, రాబోవు కాలంలో వీరి ఆటలు సాగవన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం కూడా బిజెపి అడుగులకు మడుగులు ఒత్తుతుందని విమర్శించారు. ఈ రెండు పార్టీల వైఖరి ఒకటేనని వీటిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో పార్టీ డివిజన్ నాయకులు వై.గోపాల్ రావు మండల నాయకులు రాయల సిద్దు, లింగాల వీరభద్రం, మంరాజుల కృష్ణయ్య, కంగాల వెంకటమ్మ, సోలం శ్రీను, పైద వెంకటేశ్వర్లు ఇరప రాజు పూనం శ్రీను, కల్తి శేఖర్, కంగాల రంజిత్, కల్తి నాగేశ్వరావు, సాగర్, సాయి, లింగాల లక్ష్మి, మిరప పుష్ప, కల్తీ అనసూర్య, పైదా ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో విజయభారతి ఆధ్వర్యంలో ఊపొందుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు పట్టణంలోని ఐదో వార్డులో కాంగ్రెస్ నాయకురాలు విజయభారతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనుకయ్యను గెలిపించాలంటూ వార్డులో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయభారతి మాట్లాడుతూ ఐదో వార్డులో ప్రజలు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేసేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఐదో వార్డ్ తో పాటు 17, 14, 20 వార్డులలో మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డానియల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ పట్టణ నాయకులు చిల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్కు ఒక అవకాశం ఇవ్వాలని, చేయి గుర్తుకు ఓటేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారం తీసుకురావాలని వారు కోరారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ లు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీ కార్డులను అమలు జరుపనున్నట్లు వారు పేర్కొన్నారని వారు తెలిపారు.



## ఇల్లందు పట్టణ పురవీధుల్లో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

**–ఎమ్మెల్యే అభ్యర్థి కనకయ్య ను గెలిపించాలని దమ్మలపాటి ప్రచారం**

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) – కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకన్న గెలుపే లక్ష్యంగా ఇల్లందు పట్టణంలో ముమ్మర ప్రచారం సాగుతుంది. మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు ప్రచారంలో పాల్గొంటూ కోరం కనకయ్యను గెలిపించాలని ఓటర్లను కోరారు.అర్హులైన ప్రతి ఇంటికి 6 గ్యారంటీలు అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రచారాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులో దమ్మాలపాటి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి మెంబర్ జానీ మున్సిపల్ కౌన్సిలర్లు వారా రవి, అంకెపాక నవీన్ కుమార్ ,ఎర్ర ఈశ్వర్, పట్టణ కమిటీ, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**– కాంగ్రెస్ పార్టీ లో చేరిన మంచాల చక్రపాణి**

16వ వార్డు ప్రముఖులు, మాజీ సింగరేణి ఉద్యోగి మంచాల చక్రపాణి ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ మేరకు ఆయన ను శాలువాతో సత్కరించి పార్టీలోకి ఆహ్వానించారు.



## ఓటు అమూల్యమైనది, అందరం ఓటు వేద్దాం

- ప్రజాస్వామ్యన్ని రక్షిద్దాం, జాతీయవాదాన్ని గెలిపిద్దాం
- న్యాయవాద పరిషద్ ప్రెసిడెంట్ అనుబ్రోలు రాంప్రసాద్

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) – న్యాయవాది పరిషద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఓటర్ అవేర్నెస్ కాంపెయిన్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాద పరిషద్ ప్రెసిడెంట్ అనుబ్రోలు రాంప్రసాద్ రావు మాట్లాడుతూ అందరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు అమూల్యమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద పరిషద్ జిల్లా జనరల్ సెక్రటరీ పిల్లి వేణు, వాసురావు, సెక్రటరీ విఠల్ పాతూరి, ఈసి సభ్యులు హరి, కొత్తగూడెం బార్ జాయింట్ సెక్రటరీ కాసాని రమేష్, నాయవాదులు గురుమూర్తి, రవి, మన్మోహన్, అంబటి రమేష్, భానుప్రియ, శాంతా, తదితరులు పాల్గొన్నారు.



# సమ సమాజ నిర్మాణం కోసం కుల రహిత వనభోజనాలు...



చర్ల ,సూర్య (మేజర్‌న్యూస్)– కులాల వారిగా వేరు వేరుగా కాకుండా ప్రజలందరూ ఒకే కులంగా ఐకమత్యంతో వన భోజన కార్యక్రమాలు నిర్వహించుకునే రోజులు రావాలని కోరుకుంటున్నట్లు చర్ల పట్టణంలోని రోడ్ వన్ ప్రజలు తెలిపారు. సమసమాజ నిర్మాణం కోసం ప్రజలు ఆలోచించాలని వారు సూచించారు.ప్రజలందరూ ఒకే తాటిపైకి వచ్చి కులాలకతీతంగా ఐకమత్యంతో సహపంక్తి వనభోజనాలు ఏర్పాటు చేసుకునే దిశగా ఆలోచిస్తారని ఆశిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అత్యంత పవిత్రమైన కార్తీకమాసం పరమశివునికి ఎంతో ఇష్టమైన మాసం...ఈ నెలలో సమూహంగా కుల,మత భేదాలు లేకుండా వన భోజనాలు చేస్తే ఎంతో మంచిదనే సంకల్పంతో చర్ల పట్టణంలోని రోడ్ నెంబర్ వన్ వీధిలో నివసించే వాసులు అంతా కలిసి మంగళవారం లెనిన్ కాలనీ సమీపంలోని మామిడితోటలో వన భోజన సహపంక్తి భోజనాల కార్యక్రమం నిర్వహించారు. సుమారు 150 కుటుంబాల సభ్యులు చిన్నా, పెద్ద తేడా లేకుండా ఆటా.. పాటలతో ఆనందోత్సాహ వాతావరణంలో వన భోజనాలు చేసారు. తొలుత మహిళలు భక్తి శ్రద్ధలతో ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వనభోజనాలలో శేశెట్టి సాంబశివరావు, గోరింట్ల వెంకటేశ్వరరావు,వానపల్లి జయ మురళి,బేతంచర్ల రామారావు, చిన్నారి,చింతా నాగబాబు,నూర్ జైనలుద్దీన్,సాధిక్ , ఇరసవడ్ల రాము,రెడ్డి,వినోద్ పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఉన్న బాధితునికి ఆర్థిక సహాయం

## – మీకోసం మేమున్నాం సాయి కమిటీ ఆధ్వర్యంలో సహాయం..

చర్ల, సూర్య (మేజర్‌న్యూస్) –చర్ల మండల పరిధిలోని విజయకాలనీ కి చెందిన అనాథ నాయిని అనిల్ (24) కు చిన్న వయసులోనే క్షయ వ్యాధి సోకడం, సరైన వైద్యం అందక కిడ్నీలు డ్యామేజ్ కావఢం జరిగింది. తోడుగా ఉన్న సోదరి దినసరి కూలీ కావడం వల్ల వైద్య ఖర్చులకు కష్టంగా ఉండడంతో, మీకోసం మేమున్నాం టీం ముందుకొచ్చి పలువురి దాతల సహకారంతో మంగళవారం ఉదయం 11 గంటలకు చర్ల లోని మేమున్నాం కార్యాలయంలో 17,500/- ఆర్థిక సహాయమును కేసరి శ్రావణి , తోటపల్లి మాధవరావు ల చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు వితరణగా అందజేయడం జరిగింది. నాయిని అనిల్ ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని, వారి కుటుంబం ఆర్థికంగా నిలబడాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో జవ్వాది సతీష్,రంగు వెంకట్, ఎంవీయస్ యన్ చారి, మామిడి సతీష్, బీవీ ప్రతాప్, చింతలపూడి లక్ష్మీ, దొడ్డి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇంటివద్ద ఓటు హక్కు వినియోగించుకున్న 110 మంది



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)–ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియలో భాగంగా ఇంటివద్ద 110 మంది వయోవృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగిందని అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి రాంబాబు పేర్కొన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఇంటివద్దే ఓటు వేసేందుకు 174 మంది దరఖాస్తు చేసుకోగా వారి వారి గృహాలకు వెళ్ళి 110 మంది ఓటు హక్కు వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. 2వ రోజైన బుధవారం కూడా ఇంటివద్దే ఓటుహక్కు ప్రక్రియ జరుగుతుందని కావున దరఖాస్తు దారులు ఇంటివద్దే అందుబాటులో ఉండాలని అన్నారు.

# బాలాజీ నగర్ పంచాయతీలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం



ఇల్లందు టౌన్ ,సూర్య (మెజర్ న్యూస్).– ఇల్లందు మండలంలోని బాలాజీ నగర్ పంచాయితీలో 11వ వార్డు మెంబర్ వల్లాల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో కోరం కనకన్నను గెలిపించాలంటూ కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూసుకెళ్తుంది. మంగళవారం కనకన్న గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్న గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డులను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కనకయ్య కు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వార్డు మెంబర్ "వల్లాల రంజిత్ కుమార్" ప్రజలను చైతన్య పరుస్తు ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ఆశా భవాని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు,కోర్స ఈశ్వరమ్మ, సీనియర్ నాయకులు, గూడ బాబురావు, రాయిశెట్టి పోశయ్య, (మొగిలి) పొడుగు రాంబాబు, అక్కి ప్రవీణ్.ఎస్.కే ఉమర్.అరకాల రాజయ్య,వంగూరి నాగమ్మ, పాగా సంపత్, దిలీప్, పల్నాటి రవి, వార్డు మెంబర్స్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆలిండియా యూనివర్సిటీస్ రెజ్లింగ్ పోటీలకు వినయ్ కుమార్ ఎంపిక

## – జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఈ నెల 27వ తేదీ నుండి మూడు రోజులపాటు పంజాబ్ రాష్ట్రం చండీఘర్‌లో జరగనున్న ఆలిండియా యూనివర్సిటీ రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లాకు చెందిన ఎస్.వినయ్‌కుమార్ ఎంపికయ్యారు. ఈ నెల 20 న హనుమకొండలోనీ జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో 97 కేజీల ఫ్రీ స్టైల్ విభాగంలో పాల్గొని పలువురు జాతీయస్థాయి క్రీడాకారులతో తలపడి అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి యూనివర్సిటీ రాష్ట్ర జట్టులో స్థానం పొంది ఆలిండియా యూనివర్సిటీ రెజ్లింగ్ చాంపియన్షిప్ పోటీలకు ఎంపికయ్యారు. కాకతీయ యూనివర్సిటీలో బీ.పీ.ఇ.డి ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎస్.వినయ్ కుమార్ గతంలో కూడా పలు రాష్ట్ర, జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలలో అనేక పతకాలు బహుమతులు గెలుపొందారు. జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన ఎస్.వినయ్‌కుమార్‌ని జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు టి.దామోదర్, ప్రధాన కార్యదర్శి పి.కాశీహుస్సేన్, ఉపాధ్యక్షులు ఐ.ఆదినారాయణ, సంయుక్త కార్యదర్శి ఏ.వెంకట ప్రసాద్, జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇ.మొగిలి, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యం.రమేష్, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.నిహారిక, పలువురు కోచ్ లు, సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

# పొదెం వీరయ్యను గెలిపిద్దాం



## – ప్రచార సభలో కాంగ్రెస్ నాయకులు

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ కార్నర్ ప్రచార సభలో భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య గెలుపును కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార సభకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ నాయకులు బాలస్వామి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి పొదెం వీరయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నీతికి నిజాయితీకి మారుపేరుగా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కొరకే పాటుపడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీను ప్రభుత్వం ఏర్పడిన తక్షణమే అమలు చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ మోసపూరిత మాటలు నమ్మవద్దని, తొమ్మిది సంవత్సర పాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత పథకాలతో ప్రజలను మోసం చేస్తూ, నిరుద్యోగులు మోసం చేస్తూ, ఇప్పటివరకు కాలం వెళ్లబుచ్చిందని, దయచేసి ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రతి నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఎంతోమంది బలిదానాలతో తెచ్చుకున్న తెలంగాణను కల్వకుంట్ల కుటుంబ పాలలతో ప్రజల విసుగెత్తి, పోయారని ,విమర్శించారు. ప్రధాన రహదారుల గుండా సుమారుగా 5000 మంది అభిమానుల నడుమ ఎమ్మెల్యే అభ్యర్థి పోదాం వీరయ్యకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చర్ల డిసిసిబి చైర్మన్ పరుచూరి రవికుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికో పథకమే నన్ను గెలిపిస్తుంది

**- మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయం ఎమ్మెల్యే వనమా**

**- బీఆర్ఎస్ అభ్యర్థి వనమాకు ప్రజలు బ్రహ్మరథం**







**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)** – సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అందిస్తున్న ప్రతి ఇంటికో పథకమే తిరిగి తనను ఈ ఎన్నికల్లో గెలిపిస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని అనిశెట్టిపల్లి, లాల్ తండా, సీతారాంపురం, కొత్తూరు, బావోజీ తండా, గట్టుమళ్ల, మున్యా తండా, దుడియా తండా, పెద్దతండ,రేగళ్ల ప్రాంతాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన విస్తృతంగా పర్యటించి ప్రసంగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా తెలంగాణలో ప్రతి కుటుంబానికి ఒక పథకం అందే విధంగా రూపకల్పన చేసి అమలుపరుస్తున్నారని చెప్పారు. ప్రజలు ఈ పథకాల విషయంలో సంతృప్తిగా ఉన్నారని ప్రభుత్వ పథకాలే బీఆర్ఎస్ ప్రభుత్వానికి మళ్లీ అండగా నిలుస్తాయని ఆయన అన్నారు. ప్రతి ఇంటికో పథకం ద్వారా ప్రజల్లో కేసీఆర్ పై అపార నమ్మకం కలిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రత్యక్షమై మాటలు చెప్పే నాయకుల నమ్మొద్దు అని ఎన్నికల్లో తప్పనిసరిగా వారికి ప్రజలు గుణపాఠం చెప్పాలని వనమా వెంకటేశ్వరరావు అన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సంక్షేమం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితరపించే తనలాంటి వాళ్ళని ఆదరించాలని అభ్యర్థించారు. ఎన్నికల సమయంలో వచ్చి పోయే వాళ్ల గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని నాలుగు దశాబ్దాలుగా ఎంతో అభివృద్ధి చేశానని మరోసారి అవకాశం కల్పిస్తే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఇప్పటివరకు ఎవరికైనా అందని సంక్షేమ పథకాల విషయంలో తన వంతు కృషి చేసి అందరికీ అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేస్తూ తన విజయం కోసం కృషి చేస్తున్నారని ఇందుకోసం అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**– అడుగడునా వనమాకు నీరాజనం**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున ఎదురేగి నీరాజనం పలికారు. యువకులు, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేపై పూల వర్షం కురిపిస్తూ సాధారంగా గ్రామాల్లోకి



స్వాగతం పలికారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున మరోసారి బరిలో నిలిచిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును అనుకరిస్తూ ప్రజలు, మహిళలు వనమా కావాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రజల మనిషిగా నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్న వనమాకే తమ మద్దతు అని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. ప్రజలు, మహిళలు, కార్యకర్తలు, నాయకులు ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయన వెంట ప్రచారంలో ఎడవల్లి కృష్ణ, జెడ్పి వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, ఎంపీపీ భూక్య సోనా, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు ఉన్నారు.

**– పాల్వంచలో విస్తృత ప్రచారం చేసిన డాక్టర్ వనమా అలేఖ్య**

వనమా వెంకటేశ్వరరావు గెలుపుకై నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత పర్యటన చేస్తున్న డాక్టర్ వనమా అలేఖ్య, వనమా హర్షిణిలు ప్రచారంలో భాగంగా పాల్వంచలోని ఒడ్డుగూడెం, ఇందిరాకాలనీ, సీతారాంపట్నం ఏరియాలలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు, సీఎం కేసీఆర్ బలపరిచిన వనమాని కారు గుర్తుకు ఓటు వేసి 5వ సారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ అధ్యక్షులు బత్తుల మధుచంద్, ఎస్‌విఆర్‌కె ఆచార్యులు, కనగాల నారాయణ, నారకట్ల రాజశేఖర్, కుమ్మరికుంట్ల నాగ, శ్రీను, భాష, మాట్ల గాయత్రి, బట్టు మంజు, జవహర్, కంచర్ల రామారావు, ప్రవీణ్, సంపత్, హేమంత్ రెడ్డి, సాంబ, తదితరులు పాల్గొన్నారు.

# ఆనాడు ఇల్లందు అభివృద్ధి కోసం నిధులు తెచ్చింది మడత వెంకట్ గౌడే...



**- కోరం కనకయ్య కానే కాదు**

**- బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని హరిప్రియ హర్సింగ్ నాయక్.**

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) 2014లో ఎమ్మెల్యేగా ఉన్న కోరం కనకయ్య ఇల్లందు అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అడిగి నిధులు తేలేదని, ఆనాడు ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఉన్న మడత వెంకట్ గౌడ్ కెసిఆర్ ని ఒప్పించి అభివృద్ధి కోసం రూ 120 కోట్లు తీసుకొచ్చారని, ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థి హరి ప్రియ హరి సింగ్ నాయక్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎనిమిదో వార్డులో మడత వెంకట గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార భారీ సభ జరిగింది. ఈ సభలో హరి ప్రియ హరి సింగ్ నాయక్ మాట్లాడుతూ ఆనాడు ఇల్లందు ఎమ్మెల్యేగా ఉన్న కోరం కనకయ్య నేడు మున్సిపల్ చైర్మన్ గా ఉన్న డివి ఇల్లందు అభివృద్ధి కోసం ఏనాడు కెసిఆర్ ని అడిగి నిధులు తీసుకురాలేదని, ఆనాడు ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ గా వున్న మడత వెంకట్ గౌడ్ ఇల్లందు అభివృద్ధి కోసం కెసిఆర్ ని ఒప్పించి రూ 120 కోట్లు నిధులు అడిగి తీసుకొచ్చారని, 2018లో ఇల్లందు సర్వతోముఖాభివృద్ధి కోసం టిఆర్ఎస్ పార్టీలో చేరిన తాను కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, అజయ్ కుమార్ సహాయ సహకారాలతో సుమారు రూ 315 కోట్ల ను తీసుకువచ్చి ఇల్లందు పట్టణ నియోజకవర్గ రూపురేఖలను మార్చాలని, ఈ విషయాన్ని ఇల్లందు పట్టణ ప్రజలు గమనించారని ఆమె కోరారు. 2018లో ఎమ్మెల్యేగా ఓడిపోయిన కోరం కనకయ్యను కెసిఆర్ దయ తలిచి జడ్పీ చైర్మన్ ను చేశారని, దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కి రాజకీయ అనుభవం లేకపోయినా ఇల్లందు మున్సిపల్ చైర్మన్ పదవి ఇచ్చారని, షోయింగ్ చేస్తూ పబ్బం గడిపిన వారికి బీ అర్ ఎస్స్ పార్టీ ఏమి అన్యాయం చేసిందని, కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారని ఆమె ప్రశ్నించారు. ఎన్నికల ముందు స్వార్థం కోసం డబ్బుల కోసం ఆశపడి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సరైన బుద్ధి చెప్పాలని ఆమె అన్నారు. ఇల్లందును అభివృద్ధి పరచిన కెసిఆర్ వైపు నిలబడతారా స్వార్థం కోసం పార్టీ మారిన వైపు వుంటారా ఆమె అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా కలలుగన్న బస్సు డిపో ను సాధించుకున్నామని, దీంతోపాటు ఎన్నోసంక్షేమ పథకాలు మీ ముందు అమలవుతున్నాయని, 24 గంటల గంటల కరెంటు భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు



కావడం లేదని కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కేసీఆర్ నాయకత్వంలోని అమలవుతుందని పేర్కొన్నారు. కెసిఆర్‌ను గెలిపించుకున్న తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చే దమ్ము ధైర్యం కేసీఆర్‌కే ఉందన్నారు.ఇల్లందు నియోజకవర్గంలోను పట్టణ వ్యాప్తంగా మెజార్టీని తీసుకొస్తానని మాట ఇచ్చారని, అందుకోసం మీరంతా మడతన్న వెనకాల ఉండి ఆయన మాటను నిలబెట్టాలని తద్వారా ఇల్లందు పట్టణాభివృద్ధి కాకుండా బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.

**– నిద్రాహారాలు మానైనా హరిప్రియను గెలిపిస్తాం – మడత వెంకట్ గౌడ్**

గత ఎన్నికల్లో నాకు వ్యక్తిగతంగా నష్టం జరిగినప్పటికీ కెసిఆర్ కేటీఆర్ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు పెట్టారని ఏది ఏమైనా ఇల్లందు సిట్టింగ్ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియను గెలిపించి తీరుతామన్నారు. హరిప్రియ వైపు మేమున్నామని అంతేకాకుండా ప్రజలు మీవైపు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. నిద్రాహారాలు మాని బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఇల్లందు పట్టణానికి నియోజకవర్గానికి బిఆర్ఎస్ హరిప్రియ చేసిన అభివృద్ధి బలం పట్ల రెబల్ అభ్యర్థిగా ఉన్నారని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా



గ్రంథాల చైర్మన్ రాజేందర్ మాట్లాడుతూ ఏ సందర్భంలోనైనా ప్రజలు గందరగోళానికి గురి కావద్దని ప్రశాంతంగా ఆలోచించి కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ను మూడోసారి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఇల్లందు పట్టణం నియోజకవర్గంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధిని ముందు తరాలకు భవిష్యత్తు అందించేందుకు కేసీఆర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా, టీజీవీకేఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు సుదర్శనం రంగనాథ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోక్కు నాగేశ్వరరావు, నాయకులు దండుసారయ్య, ప్రముఖ కూరగాయల వ్యాపారి

